www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 6, ఏప్రిల్ 2025





తొర్రూర్ పార్టీ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేస్తున్న దృశ్యం

# కళ్యాణ లక్ష్మి పథకం పేదలకు వరం

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఏప్రిల్ 05:

**కల్యాణలక్ష్మి పథకం పేదల పాలిట వరం** లాంటిదని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం పెద్దవంగర మండలంలో 28 లబ్ధిదారులకు 1,39,428 రూపాయలు, దేవరుప్పల మండలంలోని 84 లబ్ధిదారులకు 38,83,000 రూపాయలు, తొర్రూరు డివిజన్లోని 48 మంది వివిధ గ్రామాల లబ్ధిదారులకు18,28,000 రూపాయలు, కొడకండ్ల మండలంలోని 61 మంది లబ్ధిదారులకు 49,34,672 రూపాయలు, రాయపర్తి మండలంలోని వివిధ గ్రామాల 46 మంది లబ్ధిదారులకు 18,54,000 రూపాయలు, పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో పలువురి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మండలాల్లోని స్థానిక నాయకులతో కలసి పంపిణీ చేశారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సిలిండర్ పై రాయితీ, 200 యూనిట్లు ఉచిత కరెంట్ అందిస్తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన తెలంగాణలో పదేళ్లు అధికారంలోకి ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను మిగతా 2లో..


దేవరుప్పుల మండలంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



రాయపర్తి మండలంలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

# జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త

- ఎస్పీ రావుల గిరిధర్
- జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా 118వ జయంతి వేడుకలు
- జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎస్పీ

4లో







## ఎస్ఎల్‌బిసిలో వెంటిలేషన్ పనులు

# కొనసాగింపు

- మట్టి తవ్వకాలు వేగవంతం
- డివాటరింగ్ ప్రక్రియ కొనసాగింపు
- ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి



2వ పేజీలో..





పెద్ద వంగర మండలంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



కొడకండ్ల మండలంలో చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

# కళ్యాణలక్ష్మి పథకం పేదల పాలిట వరం

(మొదటిపేజీ తరువాయి..)

అమలు చేయలేదని అన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిధి అని ఎంఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రేడ్డి అన్నారు, వైద్య%శీ% ఖర్చులు నిమిత్తం దరఖాస్తు చేసుకున్న అర్హులైన అందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజురైనా చెక్కులను అందించడం జరిగిందని, రాష్ట్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉదర స్వభావాన్ని చూపిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో వాళ్ల పార్టీ బీఆర్ఎస్ పార్టీ వాళ్ళకే ప్రభుత్వ పథకాలు అందేవి అని,ప్రజా ప్రభుత్వంలో నిజమైన లబ్ధిదారులకు పథకాలు అందుతున్నట్లు తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులు అందరు వినియోగించుకోవాలని తెలిపారు,ప్రజలందరూ సీఎంఆర్ఎఫ్ పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రజలందరికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అద్యక్షులు, పట్టణ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, పట్టణ పార్టీ సీనియర్, నాయకులు లబ్ధిదారులు పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కల్యాణలక్ష్మి చెక్కులను పంపిన చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

కొడకండ్ల, (నేటి ఫోకస్‌న్యూస్)-ఏప్రిల్ 05:

మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రముఖ సంక్షేమ పథకాలలో భాగంగా, కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకం కింద మొత్తం 42 మంది లబ్ధిదారులకు రూ. 42,00,672 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం అదే మండలంలోని పార్టీ కార్యాలయంలో మరో 19 మంది లబ్ధిదారులకు రూ. 7,34,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గారాబంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు సామాజిక న్యాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. పేద కుటుంబాల్లో పెళ్లిళ్ల సమయంలో ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ప్రతి వర్గానికి న్యాయం చేయాలనే ధ్యేయంతో అనేక సంక్షేమ పథకాలు రూపొందించి, విజయవంతంగా అమలు చేస్తున్నామని వెల్లడించారు. ముఖ్యంగా మహిళల అభ్యున్నతికి, ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతీ కుటుంబానికి వెలుగు చేకూర్చే విధంగా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతాయని హామీ ఇచ్చారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై విశ్వాసం ఉంచి, పూర్తి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజోపయోగ చర్యలకు కృతజ్ఞతలు తెలిపారు.



# సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

- ఐఎన్‌టియుసి బల్మూరు మండల అధ్యక్షులు చందు నాయక్

అచ్చంపేట, (నేటి ఫోకస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 05:

బల్మూరు మండలం అంబగిరి గ్రామంలో ప్రజా ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యము కార్యక్రమాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక నాయకులు చందు నాయక్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు అధికారులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసిన అనంతరం వారితో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గారు లబ్ధిదారులతో వీడియో కాల్ ద్వారా మాట్లాడి వారికి అందుతున్న సన్నబియ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రతి ఒక్కరి కడుపు నింపాలనే లక్ష్యంతో దేశంలోనే ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీలో గొప్ప పథకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలందరికీ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా అంబగిరి గ్రామంలోరేషన్ షాపు వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు చందు గారు మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కృష్ణ నాయక్ గారు వీరితోపాటు అంబగిరి గ్రామ అధ్యక్షులు బీలు నాయక్ ..చందూలాల్. రాములు కొత్తపల్లి మల్లయ్య . శ్రీను మహిళలు మన్నెమ్మ లక్ష్మి, కేస్లి. పిక్లీ , తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.





# దాహార్తి తీర్చడం అభినందనీయం

పెద్దవంగర, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి సైదులు)-ఏప్రిల్ 05:

వేసవికాలంలో బాటసారిగా దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ ఎంపిటిసి వేముల వెంకన్న సాంబలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో దాతల సహకారంతో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలవికాస కోఆర్డినేటర్ రమ మాట్లాడారు. గత మూడేళ్లుగా గ్రామంలో దాతలు వేముల వెంకన్న సాంబలక్ష్మి దంపతులు చలివేంద్రం ఏర్పాటుకు తమ వంతు తోడ్పాటు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హేమలత, కాంగ్రెస్ పార్టీ నాయకులు దుంపల కుమారస్వామి, దుంపల యాలాద్రి, వేముల బిక్షం,అశోక్ , యూత్ అధ్యక్షులు ముసుగు శోభన్ , కటోజు శాస్త్రి, సి ఏ బైన మేనక,ఆశ వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బిసిలో వెంటిలేషన్ పనులు కొనసాగింపు

అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఏప్రిల్ 5:

నాగర్ కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలం దోమల పెంట గ్రామంలో ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సొరంగం లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ ఎల్ బి సి సొరంగ%శీ% లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు, సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ,నిరంతరాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిర్విఘ్నంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల స్టీల్ తొలగింపు పనులు, మట్టి తవ్వకాలు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ టన్నెల్ బయటకు చేరవేసే ప్రక్రియ, సమాంతరంగా జరుగుతున్నట్లు సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. జి ఎస్ ఐ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాద ప్రదేశం వద్ద పరిస్థితులను గమనిస్తూ,సహాయక బృందాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు.శనివారం ఉదయం మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొనసాగిస్తున్నట్లు, వివరించారు .ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# తహాశీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

నర్సింహులపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/కోమిరే.యాకయ్య)-ఏప్రిల్ 5:

తహశీల్దార్ కార్యాలయంలో శనివారం రోజున జిగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, తహశీల్దార్ నాగరాజు సిబ్బంది, బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించి, జగ్జీవన్ రామ్ భారతదేశానికి ఉప ప్రధానిగా చేసిన సేవలను కొనియాడారు. ఎంపీడీవో కార్యాలయంలో జగ్జీవన్ రామ్ వేడుకలు కిన్నెరయాకయ్య సిబ్బంది వేడుకలను నిర్వహించి. ఈ సందర్భాన్ని ఉద్దేశించి ఎం.పీ.డీ.వో మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ ఏప్రిల్ 5 -1908వ సంవత్సరంలో బీహార్ రాష్ట్రంలోజన్మించారని, అతను భారత స్వాతంత్ర సమరంలో పాల్గొన్న సమరయోధుడని, రాజకీయవేత్త అని, 1935 వ సంవత్సరంలో అంటరాని వారి సమానత్వం కోసం అంకితమైన ఆలిండియా డిప్రెసిడ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించాడని, దళితుల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహానీయుడని, జవహర్‌లాల్ నెహ్రూ క్యాబినెట్లో అతి పిన్న వయసుకునిగా మంత్రి పదవి బాధ్యతలు నిర్వహించాడని,40 సంవత్సరాలపాటు పార్లమెంటులో సభ్యునిగా కొనసాగాడని వివిధ మంత్రిత్వ శాఖలు నిర్వహించాడని, 1971లో జరిగిన ఇండో- పాక్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా పదవి నిర్వహించారని, 1977-1979 వరకు భారత ఉప ప్రధానిగా సేవలందించాడని అతని సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు, అలాగే కె. వి.పి.యస్, మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, నాయబ్ తహశీల్దార్ జరుపుల సుధాకర్ నాయక్, వెంకట నారాయణ, కృష్ణమూర్తి, సుగుణమ్మ, స్వరూప, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, కే.వెంకటేశ్వర్లు, కారోబార్ బేతమల్ల రమేష్, కెవిపిఎస్ జిల్లానాయకులు గునిగంటి మోహన్, జిల్లా కార్యదర్శి మందుల యాకుబ్, మండల కార్యదర్శి, కురంది సురేష్ పాల్గొన్నారు.

# జగ్జీవన్ రాం జీవితం స్ఫూర్తిదాయకం

## -ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.

శనివారం జిల్లా కలెక్టరేట్లోని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆయన 118వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ తో కలిసి జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.

సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు.

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు తీసుకొస్తుందని చెప్పారు.రాబోయే రోజుల్లో జిల్లాలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పేరుతో అణగారిన వర్గాల పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యాలయాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.త్వరలోనే ఎంపీ మల్లు రవి ఆధ్వర్యంలో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి షెడ్యూల్డ్ కులాల సమస్యలపై చర్చించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లాలో బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ల పేరుతో భవనాల ఏర్పాటుకు కూడా కృషి చేస్తామని చెప్పారు. అంతేకాకుండా వనపర్తి లో నిర్మించిన టౌన్ హాల్ కు అంబేద్కర్ పేరు పెట్టి ప్రారంభిస్తామని చెప్పారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పి రావుల గిరిధర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మల్లికార్జున్, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర అధికారులు, షెడ్యూల్డ్ కులాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# జగ్జీవన్ రామ్ గొప్ప సంఘ సంస్కర్త

## -జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు, పోరాట యోధులు బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. శనివారం 118 వ జయంతి వేడుకలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా రక్షణ మంత్రిగా దేశానికి సేవలు అందించారని గుర్తు చేశారు. ఆత్మవిశ్వాసంతో తన రాజకీయ జీవితాన్ని ఆదర్శప్రాయంగా కొనసాగించారని విద్యావేత్తగా మచ్చలేని నిస్వార్థ నాయకునిగా గాంధీతో కలిసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. కరువు కోరల్లో చిక్కిన భారతావనికి వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సహకారం చేసి భారత ఆహార గిడ్డంగులను ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస కుమార్, అప్పలనాయుడు, శిక్షణ ఎస్ఐలు వేణుగోపాల్ నరేష్ హిమబిందు దివ్య తదితరులు పాల్గొన్నారు.

# అద్దంకి దయాకర్ సేవలు గుర్తించడం గర్వకారణం



**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఏప్రిల్05:**
అద్దంకి దయాకర్ సేవలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్సీగా అవకాశం కల్పించడం గర్వకారణం అని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు చిట్టి మల్ల మహేష్ పేర్కొన్నారు. మాల మహానాడు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ జన్మదిన వేడుకలు డివిజన్ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.....సామాజిక ఉద్యమాల్లో అద్దంకి దయాకర్ చురుగ్గా పాల్గొన్నాడని, దళితుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేశాడని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆయన శక్తివంచన లేకుండా కృషి చేశాడని తెలిపారు. మాలలు, దళిత వర్గాల అభివృద్ధికి అద్దంకి దయాకర్ పాటుపడ్డాడని తెలిపారు.అన్ని అంశాలపై కూలంకషంగా చర్చించే విషయ పరిజ్ఞానం, నిబద్ధత కలిగిన దయాకర్ కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా యూత్ నాయకులు యనమల రాకేష్, డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, నాయకులు గారలాజర్, నెల్లికుదురు అధ్యక్షులు కారం ప్రశాంత్, నాయకులు చిట్టి మల్ల కిరణ్ ఎనమాల లక్ష్మి, ప్రసన్న కుమార్, చిట్టి మల్ల గోపి, బన్నీ మనో, శివకుమార్, వైద్యాధికారులు పాల్గొన్నారు.



# పెగళ్ళపాడు గ్రామంలో ఘనంగా జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

**ఎర్రుపాలెం, నేటి ఫోకస్ న్యూస్:**
స్వాతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త తన పరిపాలన అధ్యక్షతతో యావత్ భారతదేశానికి విశేష సేవలు అందించిన మాజీ భారతదేశ మాజీ ఉప ప్రధానమంత్రి అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగజీవన్ రామ్ గారి 118 వేడుకలను ఎర్రుపాలెం మండలం పెగళ్ళపాడు గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జల్లెపల్లి చింటూ గూరు సగ్గుర్తి శ్యాం ప్రసాద్ గారి ఆధ్వర్యంలో జగజ్జీవన్ రామ్ గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు జగజ్జీవన్ రావు గారి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పుట్టినరోజు సందర్భంగా కేకలు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు గారు మాజీ సర్పంచ్ సగ్గుర్తి రాజేశ్వరి వెంకట్ నారాయణ గారు మండల నాయకులు బొబ్బిళ్ళ పార్టీ బాబురావు గారు మేకల రమేష్ గారు విశ్రాంతి ఉపాధ్యాయులు తాతారావు గారు పంచాయతీ సెక్రెటరీ వినోద్ కుమార్ గారు వెంకటరత్నం గారు సగ్గుర్తి ముత్యాలరావు గారు ఉపాధ్యాయులు జల్లేపల్లి బాబురావు గారు రామకృష్ణ గారు నరేష్ గారు చావల ముత్యాలరావు గారువిలేజ్ మల్టీపర్పస్ వర్కర్ చంటి గారు బొంత అంజి గారు మహేంద్ర గారు కిషోర్ బాబు గారు నందిగం అశోక్ గారు అభినయ్ గారు చావల ఆకాష్ గారు గణేష్ గారు వెంకటేష్ గారు పిచ్చియ్య అఖిల్ గారు స్వర్ణ బాబు గారు రీజన్ గారు జిల్లెపల్లి కోటిలింగం గారు ముక్కంటి గారు బండ్ల పవన్ కుమార్ గారు చిన్నారులు గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జగజ్జీవన్ రావు గారు పుట్టిన వేడుకలను ఘనంగా నిర్వహించారు

# ఇందిరమ్మ నమూనా గృహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



వనపర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణాన్ని శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి లు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు అతి తక్కువ ఖర్చులో అత్యాధునిక హంగులతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేసుకోవచ్చునని వారు సూచించారు. వనపర్తిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు నిర్మించిన ఆధునిక నమూనా గృహాన్ని సందర్శించి ఏమైనా అనుమానాలు ఉంటే నివృత్తి చేసుకోవచ్చు అని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.